శ్రీ ఉన్నగాచోల నాయక శతకము

13661

శ్రీ

పన్నగాచలనాయక శతకము.

గ్రంథకర్త:

శ్రీ సచ్చిదానంద స్వరూపులగు

పులహరి వీరోజి దేశికేంద్రులు.

ఓమ్

శ్రీసద్గురుభ్యోన్నమః

శ్రీపన్నగాచలనాయకశతకము.

గ్రంథకర్తః

శ్రీపులహరి పీర్దేశికేంద్రులు

శ్రీ కొల్లిపర సూరేశ్వరలింగం దేవరగా

ద్రవ్య సహాయముచే

నచ్చొత్తింపబడి

శ్రీ పులహరి పీరోజి బాబుగారిచే

ప్రకటింపబడినది

1924

సర్వస్వామ్య సంకలితము. వెల రు. 0-4-0

ఓమ్

విజ్ఞప్తి.

ఆస్తికులారా?

మదీయపితామహుండగు శ్రీ పులహరి వీరోజిదేశికేంద్రుల వారనేక సద్గ్రంథంబులు రచించి తద్గ్రంథంబులు ముద్రితంబులు గాకపూర్వమే బ్రహ్మైక్యసిద్ధి జెందిరి. తదుపరి నాతండ్రిగారగు శ్రీ లక్ష్మణ గురువరేణ్యులవారు తాళపత్రంబులపై శిథిలావస్థకు సిద్ధపడియున్న యా యుత్తమ గ్రంథంబులను కాగితములపై లిఖించి యందు "పరమానంద సుధాలహరి" యను గ్రంథమును మాత్రము ముద్రింపించి తక్కిన గ్రంథము లముద్రితములుగా నున్న సమయముననే పరమపద మలంకరించిరి. తరువాత శ్రీవీరేశికేంద్రులవారి ప్రియశిష్య శిఖామణులగు శ్రీ పాటిబండ్ల వీరయాచార్య గురువర్యులవారీగ్రంథంబును బయటికి వదలించి ముద్రణము గాకపూర్వమే బ్రహ్మైక్యమొందిరి.

నేనీగ్రంథమును శిథిలావస్థనున్న కాగితంబులనుండి తిరిగివ్రాయునప్పుడు లేఖకప్రమాదాది దోషంబుల సవరణలోను ప్రచురణసమయంబునను నాకన్నివిధంబుల సహాయపడిన అప్పికట్ల పురనివాసుండును పాటిబండ్ల వీరయార్యుల

వారి ప్రియశిష్యుండైన ఇనగంటి పున్నయ్యచౌదరిగారిని సద్గురుమూర్తి రక్షించుగాక!

ఈ పొత్తమునచ్చొత్తించుటకై ధనమొసంగిన చినపరిమి అగ్రహారవాస్తవ్యులును వీరశైవజంగములును శ్రీ వీరమహేశ్వరస్వరూపులును కొల్లిపర చెన్నమల్లయ్య దేవరగారి కుమారులైన సూరేశ్వరలింగం దేవరగారింతయు కృతజ్ఞులు.

భాషాభిమానులెల్ల రీగ్రంధము సాంగోపాంగముగా దిలకించి తక్కినగ్రంధముల బ్రచురించగలందులకై నాకు ప్రోత్సాహమును గలుగజేసి సహాయపడ [illegible]దులకు ప్రార్థితులు.

ఇట్లు,

సత్తెనపల్లి,
ది 22-12-1924.

ప్రకటనకర్త,
పులహరి పీరోజిబాబు.

ఉపోద్ఘాతము.

ఘు

ఆర్యులారా!

ఉత్తమపురుషార్థమగు మోక్షసౌధము నధిరోహించుటకు మొదటిమెట్టు భక్తి. అట్టి భగవద్భక్తి ప్రతిపాదకములగు నవి యుత్తమగ్రంథములు. అట్టి యుత్తమ గ్రంథములలో నీ పన్నగాచలనాయకశతక మొక్కటి యనుటకు సందియము లేదు.

ఈ శతకరాజమును రచించిన మహాత్ములు- శ్రీపుల హరి పీర్దేశికేంద్రులు- తండ్రి నర్సోజి. తల్లి నర్సాభాయి. జన్మస్థలము గుంటూరు మండలాంతర్గతమగు సత్తెనపల్లియను గ్రామము.

వీరు క్రీ॥ శ॥ 1829-30 సంవత్సరముల ప్రాంతమున జన్మించి యుండిరి. వీరి జన్మమునుగురించి తత్ప్రాంతవాసులనేక గాథలను జెప్పికొనుచుందురు. కాలాంతరమున భూమి కవతరించిన భగవత్స్వరూపులని వారినమ్మిక. తదనుసారముగా నీమహాత్ములు బాల్యమునుండియు ననేకమహిమలు గనబరచుచుండెడివారట. గ్రంథవిస్తరభీతిచే నందునొకదానిని మాత్ర మిట నుదహరించెదను, శ్రీపీరోజిదేశికేంద్రులు 8 సంవత్సరములప్రాయమున తమతల్లియొద్ద గూర్చొనియుండగా తద్గ్రామవాస్తవ్యుడొక్కడా మార్గమున కొన్ని పశువులందోలుకొని

బోవుచుండగా నప్పుడీమహానుభావుడు తమ జననింగాంచి తల్లీ? యీ వైశ్యుని వెంట యమభటులుజనుచున్నారు. గాన యీతడచిరకాలంబుననే మరణించుననని జెప్పగా తల్లి కసరి యీ బాలునినోరుమూసెనట. తదనంతర మాతడింటికేగి తన భార్యతోడంగలహించి తత్కారణంబున నురివేసికొని మరణించెనట. యిటులనెన్నియోకథలు తద్గ్రామవాస్తవ్యులును, తచ్ఛాంతివాసులును జెప్పికొనుచుందురు. వీరిని తలిదండ్రులు 5 వ సంవత్సరమున స్వగ్రామమందలి పాఠశాలకుబంపగా తమధీబలమ్మున తోడి విద్యార్థులకన్న మిన్నగా విద్యనభ్యసించుచుండి యొకనాటి ప్రాతఃకాలంబున పాఠశాలనుండి యింటికి వచ్చుచుండగా శ్రీ చిదానందుండనునొక యోగీంద్రుడెదురురాగా భక్తివినయములతో నెదురేగి సాష్టాంగమాచరించి "మహాత్మా" భవబంధనివారకమగు నొక మార్గమ్ముంజూపింపుడని ప్రార్థింపగా నాయోగివర్యుండకారణ కారుణికత్వాజాయమానకటాక్షవీక్షణంబున తారక మంత్రోపదేశంబుజేసి యదృశ్యుండయ్యెను. తదనంతరము కొన్నివాళ్లవరకు స్వగ్రామమందలి పాఠశాలలోనే యాంధ్రభాష నభ్యసించి బడివిడిచిన వెంటనే అనగా 14, 15 సంవత్సరముల ప్రాయముననే తద్గ్రామవాస్తవ్యులును శ్రీ సచ్చిదానంద స్వరూపులగు జమిలి శేషయార్యులయొద్దజేరి తద్గురు ప్రసాదమ్మునను, తమబుద్ధివిశేషంబునను, పరతత్వ రహస్యములనెల్ల గ్రహించి యనంతర మనేకశిష్యులను సమకూర్చి శివపంచాక్షరి ద్వాదశాక్షరి మొద

లగు పరమమంత్రముల నుపదేశించి వారిని తరింపజేసి క్రీ॥ శ॥ 1889 సం॥ ది 9 జులై మాసమునకు సరియగు విరోధి సం॥ ఆషాఢ శు ౧౧ మంగళవారంబున నశ్వరంబగు భౌతిక దేహం బును వీడి శాశ్వతంబగు బ్రహ్మైక్య మనుభవించియుండిరి. యిక్కవి వర్యులు, పరమానందసుధాలహరి, తత్వసంగ్రహము, స్వప్రకాశమానము, మొదలగు వేదాంతగ్రంధములను పన్నగాచలనాయక శతకము రామశతకము, మొదలుగాగల భక్తిరస ప్రధానములగు గ్రంధరాజములను రచించియుండిరి. వీనిలో పరమానంద సుధాలహరియను పొత్తము మాత్ర మచ్చుబడియున్నది. తదితర గ్రంధములు ధనాభావముచే ముద్రితములుగాని కొఱతను భాషాభిమానులగు మహాత్ములు దీర్చగలందులకు ప్రార్థితులు.

యిక వీరి కవితాశైలిని గురించియించుక వ్రాసి విరమించెదను. వీరికవిత్వమునందలి భావస్ఫూరకత్వము ధారాశుద్ధి సమాసఘట్టనము, చూచిన బమ్మెరపోతనార్యుని కవితాశైలికి దీటనవచ్చును. ఇందలి ప్రతిపద్యమును, భక్తిరసావేశకమైతన్మయత్వముగలిగించుచుండును. కొన్నిచోట్ల పండితైకవేద్యములగు కఠినపద భూయిష్టమును మఱికొన్ని తావులయందు పసిపాపలకేని దెలియదగిన సరళ పద గ్రథితమగు నిక్కవి సార్వభౌముని కవితాశైలింజూడ సీ॥ వచియింతు వేములవాడ భీమనభంగి నుద్దండలీల నొక్కొక్కమాటు యను శ్రీనాధుని ప్రతిజ్ఞా వాక్యము స్ఫురించుచుండును.

శైలిం జూపుటకై యొకటి రెండు పద్యముల నిట నుదాహరించెదను?

యిమ్మహానీయుని కవితారసాస్వాదన భారము రసిక లోకంబునకు వీడి యింతటితో విరమించుచున్నాడను.

ఇట్లు

జిల్లేపల్లి
ది 15-12-1924

సుజనవిధేయుడు,
బోడేపూడి వెంకట్రావు.

మ॥ ఘనరుచినీల పయోధరంబుల ♦ సౌరుగేరు శరీరముం
మారకోటి వికాసహాసుకు ♦ మారముం యసమానశృం
గారమోహనరూపముం గల ♦ కైటభాసురశిక్షు యిం
పారగా గనుపించవేయిక ♦ పన్నగాచల నాయకా॥

మ॥ భద్రభద్ర కరాభ బాహుసు ♦ భద్రసోదర రుద్రవే
ధాద్రిజిద్వృషి పుంజ హృద్గత ♦ దైత్యభిత్యధి ఛిద్రభా
స్వద్రుచీధృత కౌస్తుభాంచిత ♦ సత్కృపైక సముద్ర సం
పద్రమాది సుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥

ఓమ్.

శ్రీ గురుపీఠిక.

సీ॥ శ్రీధరోంఘ్ర్యంబుజాం ♦ చిన్మరంద సుభృంగ
భృంగారవాగ్రని ♦ ర్భిన్నపూర్ణ
పూర్ణిమచంద్రికాం ♦ బోధీసుధాభాను
భానుకోటిప్రభా ♦ భాసమాన
మానసాంతర్వేది ♦ మధ్యతిత్పగహంస
హంసతూలిక తల్ప ♦ కానయోక
యోకాంతఖేల మో ♦ క్షేందిరైక్యాకార
కారణగురుమూర్తి ♦ సూరికల్ప

గీ॥ కల్పనాతీత పరనిర్వి ♦ కల్పముక్త
ముక్తసంగ సమస్తార్తి ♦ రిక్త సత్య
సత్యపురి మందిరాత్మ ని ♦ శ్చలద శేష
శేషగురురాజయోగి చి ♦ త్తోషభోగి.

సీ॥ ద్వాదశప్రదేశ దే ♦ దీప్యసహస్రార
సారసాంతస్స్ఫార ♦ స్వప్రభావ
భావేతరాత్మ స ♦ ద్భావ సంభావితా
నందకందళిత ధ ♦ న్యద్వికాస
కాసారసంగమ ♦ కాంచన సౌధాంత
రంతరారామ త ♦ త్త్వైకరత్న
రత్నసింహాసనా ♦ గ్రాసీనగురుదేవ
దేవతా స్తవశార ♦ దీయచంద్ర

గీ॥ చంద్రికా సాంద్రరేఖ వ ♦ చ్ఛ్రాతసంత
సాంతరంగన యుగపర ♦ సదయసత్య
సత్యపురి మందిరాత్మ ని ♦ శ్చలదశేష
శేషగురురాజయోగి చి • త్తోషభోగి. 2

సీ॥ దుర్భవాపార పా ♦ దోధిసముత్తార
తారకబ్రహ్మ వే ♦ దార్ధసార
సారససత్ఫుల్ల ♦ సత్పగాత్మాకృతి
నాకృతికాహ్వాయ ♦ సగుణమూర్తి
మూర్తిత్రయాత్మక ♦ ముక్తికాంతా వర
స్థావర జంగ మా ♦ ద్యఖిలలోక
లోకితసాక్షి ని ♦ ర్లోకా నహంకార
కారణతను మహా ♦ కారణాది

గీ॥ ఆదిమధ్యాంతలీన ద ♦ యాంతరంగ
రంగదకలంక దేశిక ♦ రాయ సత్య ॥సత్య॥ 3

సీ॥ ఏకోభవద్గురు ♦ మేకాంతలోకేశ
లోకేశ దృగ్మనో ♦ లోకనిత్య
నిత్యనిర్నిత్య ని • ర్వాత్య ప్రత్యగభిన్న
భిన్నమాయాగుణ ♦ భేద్యభేద
భేదవిచ్ఛేద స ♦ న్మోద నిరింద్రియ
యింద్రియ చక్షుర్ని ♦ రీక్ష్యమాన
మానసపాణి వి ♦ జ్ఞాన దృగధిక్రమ
క్రమనిష్క్రి మవిహీన ♦ కల్మషహారి

గీ॥ హరిహరాంతప్రకాశ స ♦ ర్వాంతరాత్మ
ఆత్మలక్షిత బుధపాల ♦ నైకసత్య ॥సత్య॥ 4

సీ॥ దీక్ష్యాపన్నోక్ష ప్ర ♦ త్యక్షదీక్షాధ్యక్ష
అక్షియుగాప రూ ♦ పాత్మలింగ
లింగాంగ చిదపాంగ ♦ మంగళేంగిత సంగ
సంగభంగానంగ ♦ సాంగయోగ
యోగనిద్రామోఘ ♦ భోగధుర్యానురాగ
గాగరోగాగ సం ♦ త్యాగమార్గ
మార్గణానర్గళ ♦ భర్గషడ్వర్గ వి
సర్గసద్వర్గాప ♦ వర్గదాత
గీ॥ ధాతసంత్రాత సద్గుణ ♦ వ్రాతచేత
చేతనాతీత నిర్మల ♦ పూతసత్య ॥సత్య॥ 5

సీ॥ పరమపావనమైన ♦ గురుసాంప్రదాయంబు
విరచింపగా జాల ♦ వేడుకయ్యె
పరిపూర్ణకేవల ♦ బ్రహ్మైక్యనిష్ఠాగ
రిష్ఠస్వభావుడై ♦ సృష్టిలోను
యఖిలయోగములందు ♦ నతిగుహ్యమగురాజ
యోగమీలాగని ♦ బాగుమీర
గరిమ సాంఖ్యము దార ♦ కామనస్కంబులు
తత్త్వమస్యాదితా ♦ త్పర్యమెల్ల
గీ॥ సాంగముగదెల్పి సత్కృపా ♦ పాంగదృష్టి
తోడ రక్షించి కడతేర్చె ♦ తోరమెసగ

నట్టి గురుని పరంపరా ♦ ర్యక్రమంబు
తెలిసినంతయు వివరింతు ♦ తేటపడగ. 6

సీ॥ శ్రీరాజయోగ వి ♦ చారసంపత్సార
పూర్ణబ్రహ్మ పరిమో ♦ దార్ణవంబు
స్వాభావికాంచిత ♦ సచ్చిదానంద త
త్వాఖండ కేవలా ♦ ద్వైతైక్యఘనుడు
ఘనసుషుమ్నాగ్ర ప్ర ♦ కాశస్వయంజ్యోతి
కాంతికలాప వి ♦ శ్రాంతిగురుడు
చిన్మయజ్ఞాత మ ♦ నోన్మన్యతీత జీ
వన్ముక్తినేత సం ♦ విన్మయుండు
గీ॥ సగుణనిర్గుణములుగాని ♦ సత్యధనుడు
నాదిమధ్యాంతములు లేని ♦ యాదిపురుషు
డార్యవంశాబ్ధి చంద్రుడై ♦ యలరునట్టి
యుపనిషద్బ్రహ్మ మనగ జె ♦ న్నొందె భువిని. 7

సీ॥ తదుపనిషద్బ్రహ్మ ♦ తత్స్వరూపకపూర్ణ
కరుణాకటాక్ష వీ ♦ క్షణయుతుండు
మహదహంకార త ♦ న్మాత్రవిలక్షణా
తీంద్రియాత్మకుడు ని ♦ రింద్రియుండు
త్రిగుణవిధ్వంసి దే ♦ దీప్యశశ్వదఖండ
పరతత్త్వసార సా ♦ ఖ్యరతవిభుడు
నిగమపురాణోప ♦ నిషదంత చింతనా
వ్యయ సుధాస్వాదుపా ♦ నైకహృదయ

గీ॥ శాంతమూర్తి మనోజయా ♦ నంతకీర్తి
శ్రీకరుండు ద్వితీయ దే ♦ శికవిభుండు
గురుకులాంభోనిధికి సుధా ♦ కరుడునైన
రంగరాజాఖ్య గురుడు జె ♦ లంగె భువిని. 8

సీ॥ ఆరంగరాజ స ♦ దాచార్య కరుణా క
టాక్ష వీక్షణయుక్తు ♦ డాత్మవిదుడు
సర్వదాత్యక్త వా ♦ సనమాన నిష్ఠాగ
రిష్ఠనిర్వాణ సం ♦ తుష్టియుతుడు
వాక్యచతుస్సార ♦ వాహసౌఖ్యాప రో
క్షాద్వితీయ స్వప్ర ♦ కాశమయుడు
కరణనిగ్రహ నిరా ♦ కాశ నిశ్శబ్ద బ్ర
హ్మైక్యరసా స్వాది ♦ తామనస్కు
గీ॥ డవ్యయాశేష పరశివ ♦ దచలపూర్ణ
శ్రీమదాత్మ తృతీయ దే ♦ శికవిభుండు
నైన చిట్టిముశెట్టి వం ♦ శాబ్ధిచంద్రు
డనగ లక్ష్మయనామ స ♦ దార్యుడలరె. 9

సీ॥ ఆలక్ష్మణార్యు న ♦ త్యనుకంపసదపాంగ
వీక్షణాలంకృత ♦ విమలచరితు
డవ్యక్తుడవ్యయు ♦ డప్రమేయుడనాద్యు
డకలంకు డక్షరు ♦ డ ద్వితీయు
డ గుణుడసంగుడ ♦ నాకారుడద్వయు
డవిషయు డమలిను ♦ డప్రతర్క్యు

డగుపరబ్రహ్మ చ ♦ లైక్య సుఖానంద
పూర్ణుడుసదను కం ♦ పార్ణవుండు
గీ॥ శ్రీమదాత్మ చతుర్థ దే ♦ శిక విభుండు
నగు జమిలివంశ సాగరా ♦ బ్జాంయైన
శేషగురువర్య వెలమి భా ♦ సిల్లె భువిని
తద్గురు ప్రభువరు సాంప్ర ♦ దాయమిదియు. 10

సీ॥ ఆసదాచార్య శి ♦ ఖావతంసుసుమహాను
త్రిగుణాత్మక ప్రాకృ ♦ తిని హరించి
యరిషడ్గుణంబుల ♦ నంటనీక మనో వి
కారంబులన్ని ని ♦ ర్గతము జేసి
పరమగోప్యంబైన ♦ పరమాత్మతత్త్వ మి
ట్లనికటాక్షించి భ ♦ యంబుబాపి
మముకృతార్థులజేసి ♦ మాయావిదూరుడై
సదమలరౌద్రి వ ♦ త్సరమునందు
గీ॥ పరగశ్రావణ మందున ♦ బహుళశదియు
భానువాసరయుక్త శు ♦ భప్రదంపు
దివసమందున బ్రహ్మైక్య ♦ ధీరుడయ్యె
శ్రీమదాత్మానుభవుడు శ్రీ ♦ శేషగురుడు. 11

సీ॥ కుంద మాలత్యర ♦ వింద వకుళోత్పల
మల్లిక హింజుల ♦ మహితతులసి
దళపుష్పచయముల ♦ తద్గురుపాదప
ద్మంబు లర్చించియు ♦ తాల్మిమీర

చంద నాగరుఘన ♦ సార కస్తూరికా
న్విత యక్షకర్దమా ♦ క్షతలతోడ
ధూపనైవేద్య ప్ర ♦ దీప దధిక్షీర
ఘృతమధు శర్కరాం ♦ చిత ఫలములు
గీ॥ దక్షణలతోడ గురుకులా ♦ ధ్యక్షయతికి
విమల కర్పూర తాంబూల ♦ వితతితోడ
చెలగి యర్పించి నిర్మల ♦ శేషమంది
పంచుకొని మెక్కరయ్య ♦ సద్భక్తులార 12

సీ॥ శ్రీశేషగురునకు ♦ శిష్యుడనగుపేరు
దాసు డనే హరి ♦ దాసులకును
దాసుడ బుధజన ♦ తాపవిధ్వంసన
ద్యావు శ్రీవనమాలి ♦ భక్తియుతుడ
నై గురుపీఠిక ♦ నత్యంతభక్తితో
వర్ణించితిలను దు ♦ ర్వారమహిమ
జదివిన వ్రాసిన ♦ శ్రద్ధతో విన్నను
జనులకు నిష్టార్థ ♦ సంపదలును
గీ॥ వృద్ధిగల్గును మోక్షార్థ ♦ సిద్ధిగల్గు
గాననాచంద్ర తారార్క ♦ మైనటించు
చల్లనగు దయమమ్మెలు ♦ మెల్లయెడల
యార్త జనపోషరామ భ ♦ ద్రాద్రిరామ 13

శ్రీ గురుపీఠిక సంపూర్ణం

శ్రీ.
శ్రీసద్గురవేనమః.

పన్నగాచల నాయక శతకము.

మత్తకోకిల.

శ్రీరమారమణీ మనోహర ♦ చిన్మయాత్మక పాండుర
స్మేర శోభితరాజమండల ♦ స్నిగ్ధసద్వద నాంబుజా
వారిజాసన సోమశేఖర ♦ వందితాంఘ్రి సరోరుహా
పాహి మోక్ష శుభప్రదాయక ♦ పన్నగాచలనాయకా 1

మ॥ పంకజాయత సత్కృపోద్యద ♦ పాంగశోభితలోచనా
వేంకటేశ్వర భక్తవత్సల ♦ వేదతత్వవిచారణా
సంకటౌఘతమోవిదారక ♦ సత్ప్రకాశిత భాస్కరా
పంకజోదర భాగ్యదాయక ♦ పన్నగాచల నాయకా 2

మ॥ మండదండజరాజవాహన ♦ మారకోటి సుమోహనా
జాండభాండసమస్త పోషణ ♦ చారుమౌక్తిక భూషణా
ద్దండభండన ఘోరభీషణ ♦ దానవాంబుధిశోషణా
పండితావన భద్రదాయక ♦ పన్నగాచలనాయకా 3

మ॥ శ్రేయసీయలివేలుమంగ వ ♦ శీకరా శ్రితపోషణా
త్మీయ మాయవికారభంజన ♦ ధీరమానసరంజనా
మేయతోయదకీలవాహన ♦ మేద్ధ విక్రమసాహసా
పాయసాయిత మోక్షదాయక ♦ పన్నగాచలనాయకా 4

మ॥ దీనమానసవీధిఖేలన ♦ దివ్యసంయమి పాలనా
జ్ఞానలీన స్వయంప్రకాశక ♦ సాధుచిత్త నివేశకా
ధ్యానమాన నిధానరూపక ♦ తత్వకాంతికలాపకా
జ్ఞాననానఘ భద్రదాయక ♦ పన్నగాచలనాయకా 5

మ॥ అంబుజాంబక దేవదేవక ♦ దంబపోషణశీలపీ
తాంబరాంబర నిమ్నగాదిప♦దాంబుజద్వయ కారణా
జాంబిక ప్రియవంద్యభక్తజ ♦ నౌఘకల్ప మహీజభూ
పాంబుజోదర భద్రదాయక ♦ పన్నగాచలనాయకా 6

మ॥ సారసారితుషారశారద ♦ చంద్రికా ఘనసారమం
దారహారగ సుధాంబుధీ రజ ♦ తావనీధర హీరపా
కారివారణ తుల్యసర్వది ♦ గంతపూర్ణయశోజ్వలా
పారవీర విశేషసాయక ♦ పన్నగాచల నాయకా 7

మ॥ కాలకాల ధనుస్త్రుటత్తిల ♦ కాంచితోన్మృగనాభిశ
త్ఫాలకూలదశాస్య భంజన ♦ పాపవారిధరౌఘవా
తూల నీలపయోధరద్యుతి ♦ తుల్యదేహమహోనుకం
పాలవాల సుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా

మ॥ గోపభూపయశోదబాలక ♦ గోపికాతి మనోహరో
ద్దీపరూపవికుంఠమందిర ♦ దివ్యశక్తి సమస్తలో
కావరూపమయూరపింఛవి ♦ కాస కంసవిరోధిని
ష్పాపశ్రీపతి మోక్షదాయక ♦ పన్నగాచలనాయకా 9

మ॥ కామకోమల దేహమండిత ♦ కామితార్థఫలైకచిం
తామణీ మధుసూదనా వ్యయ ♦ తత్త్వరూప నిశాటసం
గ్రామ భీమ విశాలకాల వి ♦ కాసవహ్ని శిఖాభకో
పామితామల భద్రదాయక ♦ పన్నగాచలనాయకా 10

మ॥ యాగయోగఫలాదికారణ ♦ యక్షగాన వినోద సం
భోగసాగరకన్యమానస ♦ పూర్ణకామ లసద్దయా
సాగరాగమశాస్త్రవాక్య ర ♦ సార్ధసార పరాత్మ స
ద్భాగధేయ శుభప్రదాయక ♦ పన్నగాచలనాయకా 11

మ॥ నాకలోకదివౌకసాదిస ♦ నాథ మాధవ సద్గుణా
నీక రాకసుధాఘృనీ నవ ♦ నీతసద్విమలాననా
స్తోకభీకరదానవద్విష ♦ తోయజాంబక స్వస్వరూ
పా కళాకర భద్రదాయక ♦ పన్నగాచలనాయకా 12

మ॥ భూతనేతవధూస్తవాహ్వయ ♦ భూరివైభవదాతకం
జాతజాతసదావనాస్పద ♦ జన్మపుంజవిఘాత ని
ర్నైల శీతకరార్కలోచన ♦ నిత్య నిర్మల పూత ని
ష్పాతకా తత భద్రదాయక ♦ పన్నగాచలనాయకా 13

మ॥ మేదినీదివిసర్వలోక స ♦ మీరవహ్నిజలాదిభూ
తాధినాథ యజాండ గర్భని ♦ తాంతగర్విత భూధర
హ్రాదినీ దితిసంభవౌఘ మ ♦ హాహవాంగణభేది భూ
పా దివేది శుభప్రదాయక ♦ పన్నగాచల నాయకా 14

మ॥ వాదభేద వికారదోషని ♦ వారణైక విషాదవి
చ్ఛేద వేదపురాణశాస్త్ర వి ♦ శేష తత్త్వవిభేద ప్ర
హ్లాదమోద ముకుంద దివ్య వి ♦ లాస దానవినోదసం
పాద శ్రీదసుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా 15

మ॥ జానకీనవమోహనా సద్వ ♦ శామలాత్మప్రధాను సం
ధాన సూనశరాతికోమల ♦ తత్త్వబోధనిధాన ప్ర
జ్ఞాన దీనశరణ్యపన్నగ ♦ శాయిసంవిదఖండ చి
ద్భాను భానుసహస్రదీపక ♦ పన్నగాచలనాయకా॥ 16

మ॥ ద్వేషభీషణవేష సాత్త్వ ♦ తేశుహృత్పరిపోషణా
శేష శేషఫణీంద్రశాయి వి ♦ శేషశీక్షర ఘోష దు
ర్దోషశోష మహాసుధారస ♦ తుల్యమంజులమాధురీ
భాషభూషణ భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 17

మ॥ దేవదేవ త్రిలోకపాల న ♦ ధీ జనావనతస్మహా
దేవసేవిత పాదమేరు ధృ ♦ తీభవాంబుధినావ యిం
దీవరావనిభృద్విసీల స ♦ ద్భక్తరీరప్రభా లస
ద్భావకేవలమోక్షదాయక ♦ పన్నగాచలనాయకా॥ 18

మ॥ శ్యామకోమలమూర్తినిత్య ని ♦ రామయాత్మచిదంతరా
రామ తామరసాసనస్తవ ♦ రాక్షసాంతకభీమ స
త్కామ సామజరాజకష్టవి ♦ దార పావననామ భూ
పామహామహాదర్దదాయక ♦ పన్నగాచలనాయకా॥ 19

మ॥ శ్రీశ కేశవ భక్తవత్సల ♦ చిన్మయాత్మ పరేశ దో
షాశపాశవిదూరసాధు మ ♦ నోరవిందనివేశ నా
కాశకేశవిధి సహాయ ♦ కంబుకంధర మేశ ని
ష్పాశక్లేశ విశేషనాశక ♦ పన్నగాచలనాయకా॥ 20

మ॥ రాజరాజ విరాజపూజిత ♦ రాజబింబ నిభాన నాం
భోజ తేజవిశాల లోచన ♦ భూజనాశ్రయ రాజ ని
ర్వ్యాజభూజమనోజ్ఞభృంగయ ♦ నాన్వయాంబుధిరాజ భూ
పాదరాజితపూరి నాయక ♦ పన్నగాచలనాయకా॥ 21

మ॥ రేఖమేచకరుచి ప్రవాహక ♦ కీర్తితిగ్మణిరేఖ చి
ద్రేఖ శేఖర కౌస్తుభాఢ్యను ♦ కీచి కోద్యద మోఘ స
న్మేఖలా ఘటనావలగ్న ర ♦ మేశ హేమమనూల శో
భాఖని ఖరశోషనాయక ♦ పన్నగాచలనాయకా॥ 22

మ॥ శోభితాభరణాంచదంగ య ♦ శోధిగ త్వముకుంద స
ల్లాభ నైభవ శ్యామవర్ణ వి ♦ దారితార్తిప యోభవక్
క్షోభితేభ రమైక మాన స ♦ చోర నీరజనాభ సం
ప్రాభవాభయ మోక్షదాయక ♦ పన్నగాచలనాయకా॥ 23

మ॥ దానభాస దఖండసౌఖ్య ప ♦ ద ప్రదానవిలాస కై
లాసవాస ధనుర్వినాశ క ♦ లాద్రిధారిదయాక రో
ల్లాసకేసరి రాజరాడ వ ♦ లగ్నలోకనివాస భూ
పాసదాసమ భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 24

మ॥ దోర్ప్రహామోహావికార భంజన ♦ దు[illegible]నాటవిదాహని
ర్జరేహదేహహృషీకలక్ష్య ద ♦ తీ[illegible]యాత్ర[illegible]హహం
సోహమోహవిగోచరా హ ♦ [illegible]మోక్ష[illegible]నాహసం
భాహవాహవఘోరనాయక ♦ [illegible]గాచలనాయకా॥ 25

మ॥ కోటికోటి తటిద్విలాస కీర్తి ♦ కూటభాగలలాట నేత్ర
గాటికాటకఖండ చిన్మయ ♦ కైటభా[illegible]శిరో మహా
ఘోటతాటకికి వ [illegible] ప ♦ [illegible]టకో[illegible]టి గో
పాట పాటలిగంధ దీపక ♦ ప[illegible]గాచల[illegible]యకా॥ 26

మ॥ [illegible]చరీచరమార్గ వైఖరి ♦ [illegible] కిల్బిష మోచన మా
రీచహిచన్య[illegible] మా ♦ నీచి[illegible] నా[illegible] ప
ద్గోచరాచలశశ్వదాత్మ సు ♦ గోష్యదక్షమనోజ రూ
పాచరాచరలోక నాయక ♦ పన్నగాచలనాయకా॥ 27

మ॥ నాధనాధ సరోజపాదయు ♦ నాధబాధవిరోధ ధా
గాధరాధిక కృష్ణవర్ణ వి ♦ రాధశోధన సాధు సే
వ్యాధరాధరధారి వేధశి ♦ వాధవాచ్ఛాంబోధ దీ
పాధరాధవ భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 28

మ॥ కంజరంజన దీర్ఘనేత్రయు ♦ గ్రైక పండితబృంద హృ
త్కంజరంజితకంజబాంధవ ♦ కంజనాభ విపల్లతా
కుంజపుంజతుటల్ల విత్రిక ♦ కుంజరస్తుత దైత్యరా
ట్పుంజనాంజన మోక్షదాయక ♦ పన్నగాచలనాయకా॥ 29

మ॥ రాక్షసక్షయ దేవసంచయ మిం ♦ రక్షకైక్య పరోక్షపరి
త్యక్త వేదము మమామునోహర ♦ భక్తమానసరక్షదక్ష
దీక్షితాక్ష ముముక్షు రక్షక ♦ పక్షిపతి సుశోభిత
ప్రాక్పక్షితురంగదీపక ♦ పన్నగాచలనాయకా॥ 30

మ॥ వేణుగానవినోదలోలక ♦ వీరదర్పకజానజాని
ప్రాణనాథ రమాపదాసన ♦ నవ్యకీలసమృగ్ధ్రపా
ద్యానమాన ఫణిపశయా ♦ భక్తపాలన సుమానసదా
ప్రాణ పుణ్యఘనాత్మ దీపక ♦ పన్నగాచలనాయకా॥ 31

మ॥ సంకటాంక భవాబ్ధి నావల ♦ సత్క్రియా భవ సదంక ని
ష్కళంక శంఖగదా సుదర్శన ♦ శార్ఙ్గపాణి సహస్ర మీ
నాంక మోహనరూప దానవ ♦ నాశకారి సుధీమనః
పంకజాంకిత సన్నిధానక ♦ పన్నగాచలనాయకా॥

మ॥ మంగళాంగ దసంగ సుందర ♦ మంజులాంగ రమాంగ నో
త్సంగ సాగరరంగ శయన ♦ సంగతాపహరాంగ సా
రంగ పుంగవ పాల పక్షితు ♦ రంగ నాథుజనాంగణా
పాంగరంగ సుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 33

మ॥ నందనందన వందిబృంద స ♦ నందనాది సుచందనా
నందకందళితేందు సన్నిభ ♦ నవ్యవక్త్ర ముకుంద గో
విందమందరధారి శార్ఙ్గధర ♦ విందనాభ సహేందిరా
స్పంద సుందర భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 34

మ॥ సంతతాంతర బాహ్యదీపక ♦ సార్వభౌమ మహాంత వే
దాంతచింతనసూరిపాల ని ♦ తాంతనిర్మలస్వాంత వి
శ్రాంతి దాంత నిరంజనా వ్యయ ♦ శాంత సత్వ నిరంత ని
ర్భ్రాంతి సాంత సుమోక్షదాయక ♦ పన్నగాచలనాయకా

మ॥ చింతతంతువిరామ సద్గుణ ♦ శేముషీవర కాంత శ్రీ
కాంతకాంత సహస్రకోమల ♦ కౌస్తుభోజ్జ్వలకాంతి స
ర్వాంత సంతస సంప్రసాదక ♦ వైరిసంతతిహంత ద్వీ
పాంతరాంత సుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా 36

మ॥ చిత్రచిత్రమహాప్రభావ వి ♦ శేష భక్తపవిత్ర చా
రిత్ర మిత్రకులాబ్ధిచంద్ర ధ ♦ రిత్రిపుత్రికళత్ర గా
యత్రి సూత్రధర ప్రదీప వ ♦ హిత్రినేత్రసుమిత్ర స
త్పాత్ర గోత్రధరేశ నాయక ♦ పన్నగాచలనాయకా॥ 37

మ॥ దివ్యకావ్యరసానుకూల బు ♦ ధేంద్రసేవ్యచరవ్య క
ర్తవ్య నవ్యతరావ్యయా ద్వయ ♦ తత్వరూప రసవ్య భూ
భవ్యపావ్య సుభావ్య కవ్య వి ♦ పక్షసద్వినుతవ్య సం
భావ్యదివ్య సుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 38

మ॥ చంద్రచంద్రిక సాంద్రరేఖయ ♦ శక్రపభాసదుపేంద్ర మా
నీంద్రచంద్ర ధరేంద్రపూజిత ♦ నిశ్చలాత్మ నిరింద్రియా
యింద్రియేంద్రరిపుప్రహార న♦ రేంద్రచంద్ర మహేంద్రభూ
పేంద్ర వారణభద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 39

మ॥ భద్రభద్రకరాభ బాహు సు ♦ భద్రసోదర రుద్రవే
ధాద్రిజిదృషిపుంజ హృద్గత ♦ దైత్యభీత్త్యధిభిద్ర భా
స్వద్రుచీ ధృతకౌస్తుభాంచిత ♦ సత్కృపైకసముద్ర సం
పద్రసాద్రి సుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 40

మ॥ అర్కరాజవిశాలనేత్ర సు ♦ ధాబ్ధితల్ప జనార్దనా
తర్కవాద విభేదభంజన ♦ తత్వరూప నిరంజనా
మర్కటోత్తమ బృందసేవిత ♦ మండలేశ కటాక్షసం
పర్కశాశ్వత భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 41

మ॥ ఖండకాండశరాసనాంచిత ♦ చారుసద్భుజదండ వే
దండమండనపాలశీల స ♦ దండజధ్వజమండితో
ద్దండఖండన వీరనిశ్చల ♦ దైత్యభేది యజాండరా
ట్పండితావన భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 42

మ॥ పద్మబాంధవ వంశసాగర ♦ పద్మవైరి నవస్ఫుర
త్పద్మలోచన పద్మవల్లభ ♦ పద్మనాభ దయానిధే
పద్మగర్భశివాదిపూజిత ♦ పద్మపాదసుధీమనః
పద్మసద్మసుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 43

మ॥ దుర్గసన్నుతనామ పల్లవ ♦ తుల్యపాదసరోజ ష
డ్వర్గనిర్గత దైత్యభేద్య ప ♦ వర్గనాథశిరోమణీ
స్వర్గరాజ్యసదావనాకర ♦ స్వర్ణభూధరధీర త
ద్భర్గమిత్ర సుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 44

మ॥ శక్రనీలపయోధరాంగ శ ♦ శాంకకుండల వక్త్ర ని
ర్వక్రవిక్రమ శక్రవందిత ♦ వారణోత్తమ పాలనా
వక్రశోభిత చక్రహస్తక ♦ సద్గదాధర శౌరి భూ
వక్రతుక్రియ హేతుదీపక ♦ పన్నగాచలనాయకా॥ 45

మ॥ కర్ణయుగ్మ సువర్ణరత్న వి ♦ కాసమండల రేఖ వి
స్ఫూర్ణసన్మణి వజ్రకీలిత ♦ భాను తేజకిరీట మ
స్తార్ణవాంతరశాయి పద్మభ ♦ వాండగర్భ మహానుకం
పార్ణవోజ్వల భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 46

మ॥ దుగ్ధవార్ణవనావ దుర్గశ ♦ దూరగ పీగ పునఃపునా
విర్భవోజ్వల దుష్టనిగ్రహ ♦ విశ్వశిష్టదనుగ్రహా
నిర్భరాద్వయ కేవలాత్మక ♦ నిర్భయోక నృసింహ రూ
పార్భకార్చిత భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 47

మ॥ అభ్రకేశ విధుస్తవాహ్వయ ♦ హాటకాంబరధారిమ
ధ్యాభ్రిగాన్వయరాట్తురంగ శు ♦ భాంగ వేంకటనాథ స
చ్ఛుభ్రభాను రుచిప్రభాస య ♦ శోదిగంత త్రిలోక భూ
పాభ్రవాహ సుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా 48

మ॥ సప్తసాగర సంచరద్వీల ♦ సత్ప్రకాశ జగజ్జగ
ద్గుప్తరూప మురాసురద్విష ♦ కుందకుట్మలదంత సం
తప్తహేమ మణిప్రభాసము ♦ దంచితాభరణౌఘ సం
ప్రాప్తసౌఖ్య సుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా 49

మ॥ సప్తకీల శిఖాసదృగ్వల ♦ సత్ప్రకాండ శరాసనో
ద్దీప్తమాన విరోధభంజన ♦ దేవమాదరగోత్ర ప్రో
క్షిప్త భక్తజనాప్త సత్తుల ♦ సీదళాన్వితదామ సం
ప్రాప్త దివ్యఫలప్రదాయక ♦ పన్నగాచలనాయకా 50

మ॥ అగ్నినేత్రసఖాంబరీషగు ♦ ణాఢ్య పాలనశీల కా
లాగ్నికీల సమాన రోషయ ♦ ఘోఘకానన ఘోరదా
వాగ్ని కైటభ దానవాంతక ♦ వారిజోదర మద్భావో
ద్భగ్న సౌఖ్యసుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా 51

మ॥ భక్తవత్సల కిన్నరాశని ♦ భక్త సద్భవదంఘ్రి సం
సిక్తచేతన యుక్తరంజన ♦ శ్రీరమారమణేశ స
న్మౌక్తరూప సమస్తపావి ♦ ముక్తశేశ్వదఖండ స
ద్భక్తలోల సుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా 52

మ॥ రత్నసానుసమానధీర వి ♦ రాధశోధన సూత్రస
ద్రత్నకీలిత హేమధామ స్ఫు ♦ రత్కిరీట విరాట్చిరో
రత్న సూనృతమంజుభాషణ ♦ రావణాంతక భార్గవీ
పత్నిలాంఛన భద్రదాయక ♦ పన్నగాచలనాయకా 53

మ॥ రాజమండల సన్నిభానన ♦ రాజరాజవతంస భూ
రాజమండల ముఖ్యపూజిత ♦ రాజయోగిమనోజ్వలా
రాజశేఖరవంద్య సన్మృగ ♦ రాజరాజితమధ్య భూ
పాజిభీషణ భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 54

మ॥ సింధురేంద్రశరణ్య భక్తవ ♦ శీకరామృత సద్దయా
సింధు సైంధవరామకామ వి ♦ శేషసన్మృదులాకృతీ
సింధుబంధన సూరిచందన ♦ సింధుతల్ప మహావిప
ద్బంధఖండన భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 55

మ॥ ఉన్మనీసువిలాసపూర్ణ మ ♦ నోన్మనీయుతభాసురా
చిన్మయాత్మ స్వయంప్రకాశ య ♦ చింత్య నిర్మలతత్వ సం
విన్మయాచల సార్వభౌమ క ♦ వీంద్రమానసకంజశుం
భన్మనోహర భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 56

మ॥ సర్వతోముఖ సర్వరూపక ♦ సర్వదీపకలాపకా
సర్వపాలన సర్వఖేలన ♦ సర్వలోక విచారణా
సర్వకారణ సర్వధారిణ ♦ సర్వకార్యధురంధరా
పర్వతోద్ధర భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 57

మ॥ హల్యశాపవిముక్తి శశ్వద ♦ హర్మ్యశైకనివాస కా
సల్యతోషరస ప్రవర్ధన ♦ సప్రసాద పరాత్మ సా
కల్యభావ సమస్తరా ద్దశ ♦ కంఠజి న్మమజన్మసా
ఫల్యకారణ భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 58

మ॥ ఆర్యకార్యఫలప్రసిద్ధి మ ♦ హాత్ప్రచార సుదైక మా
ధుర్యధుర్యసుఖైకవాక్య వి ♦ దోష తోషకర స్వయం
తుర్యధుర్య నిరంజనా వ్యయ ♦ దోర్బలాఢ్య పరార్ధతా
త్పర్య ధీరసుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 59

మ॥ విశ్వరూపక విశ్వపాలక ♦ విశ్వమోహన విశ్వసృ
డ్విశ్వపాలన విశ్వజీవన ♦ విశ్వకర్త పరాత్పరా
విశ్వనాటక శశ్వదాత్మక ♦ విశ్వగర్భ విహంగభూ
పాశ్వ శాశ్వత భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 60

మ॥ వందనంబిదె వేంకటేశ్వర ♦ వైభవ ప్రకరేశ్వరా
డెందమందలరన్ వసింపుము ♦ శ్రీవిభూని ముకుంద గో
వింద నీచరణారవిందము ♦ వేడెదీయెడ కోర్కెలిం
పండఁజేయుము జాగుసేయక ♦ పన్నగాచలనాయకా॥ 61

మ॥ తల్లిదండ్రిని నీవెమాకును ♦ దాతదైవము నీవె మా
కెల్లకాల మభీష్టభాగ్యము ♦ లిచ్చుమాయిల వేల్పవే
కల్లగాదు ముకుందమాకును ♦ కల్పవల్లివిగాన మీ
పల్లవాంఘ్రులుగొల్తుఁబాయక ♦ పన్నగాచలనాయకా॥ 62

మ॥ అన్యులెందరినైనఁగోరను ♦ ప్రాశయించిన నేమిరా
జన్యమాన్యుడవీవుమాకు ప్ర ♦ సన్నమైకరుణించి సౌ
జన్యసౌఖ్యములీయరా కడు ♦ జాలమేటికి సర్వరూ
పాన్యశోభిత భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 63

మ॥ తప్పులేమియెఱుంగరా భవ ♦ దంఘ్రులే నెరనమ్మితిన్
తప్పులెన్నకఁ బ్రోవవే పర ♦ దైవ నీతనయుండనో
యప్పనీకృపగల్గి నంతన ♦ నంతసౌఖ్యశుభాధికం
బప్పుడేసమకూడుబాయక ♦ పన్నగాచలనాయకా॥ 64

మ॥ నీదుసత్కరుణా కటాక్షము ♦ నించుకేనియులేక మో
హాంబుధిన్ గడువంగ శక్యమె ♦ యుర్వి నెంతటివారికిన్
నీదయారస భాగ్యమున్ గన ♦ నేదలంచెద నయ్య నీ
పాదపద్మయుగంబు బాయక ♦ పన్నగాచలనాయకా॥ 65

మ॥ ఎంతగా నిను నమ్మి వేడిన ♦ నేల నీదయ గాదు మా
చెంత జేరినవారలన్యుల ♦ చెంత గోరుట న్యాయమా
యింతమాత్రపు ధర్మమానస ♦ మేలబుట్టదు నాపయిన్
పంతమేలర భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 66

మ॥ మీఁగలిక్రియ నిర్దయామతి ♦ మించిగాంచిన దాతలిం
కేరి నన్నెవరాదరింతురు ♦ నీవెగాక భరింపనె
వ్వారు లేరు చరాచరౌఘుని ♦ వాస బ్రోవుము సద్దయా
పారదృష్టిని జాగుసేయక ♦ పన్నగాచలనాయకా॥ 67

మ॥ దండిభూమిని భుండవంచును ♦ దండజేరినవాడ స
త్పండితావన నీదయాపద ♦ పాంగదర్శన మెప్పుడో
మండలేశ్వర సర్వకాలము ♦ మమ్ము బ్రోవగదయ్య భూ
పాండజధ్వజ భద్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 68

మ॥ నీపదాంబుజ యుగ్మముం గమ ♦ నీయ నిశ్చలభక్తితో
రేపుమాపు మనంబులోన స్మ ♦ రించు వారలకెల్ల సం
తాప పాపనివారణంబగు ♦ దంతిపుంగవపాల నీ
ప్రాపుదాపగు భద్రదాయక ♦ పన్నగాచలనాయకా 69

మ॥ నీవె సర్వచరాచరంబులు ♦ నీవె సర్వజగంబులున్
నీవె మానవతిర్యగాదులు ♦ నీవె సప్తసముద్రముల్
నీవె గాకితరంబులేవని ♦ నిర్ణయించి భజించితిన్
భావమందున నిన్ను బాయక ♦ పన్నగాచలనాయకా 70

మ॥ దేవ నీకృపయెట్టిదో గను ♦ తింప శక్యముగాదు నీ
సేవకుల్ బహుద్రవ్యయుక్తుల ♦ చేతజేరి యజస్రమున్
సేవ వృత్తులలోన నుండగ ♦ జేసితో యిదిగొప్పయా
భావమండన భద్రదాయక ♦ పన్నగాచలనాయకా 71

మ॥ ఎంతనిర్దయ మానసుండవు ♦ యేవిధంబున నిన్ను సే
వింతు మజ్జగదంబ యాయలి ♦ వేలుమంగయు గూడ నీ
చెంతనుండ సహింపదే మరి ♦ చేరువందున జేర్చ నీ
పంత మేమి సుభద్రదాయక ♦ పన్నగాచలనాయకా 72

మ॥ దాసులన్ దయ బ్రోవలేకను ♦ ధారుణీజనులందు నీ
వాస బెట్టుక వారిచేగొను ♦ వడ్డికాసుల చేత నే
గ్రాసమున్ దినుచున్నవాడవు ♦ గానిమమ్ముల బ్రోవవో
భాసమానవిలాస రమ్మిక ♦ పన్నగాచలనాయకా 73

మ॥ ఎల్లకాలము నీవె దీనుల ♦ నేలునట్టి విభుండవై
యుల్లసిల్లుదటంచు శాస్త్రవి ♦ ధోక్తులన్ దగవింటి నా
యుల్లమం దెడబాయ కెప్పుడు ♦ నోపికన్ నినుగొల్తు నీ
పల్లవాంఘ్రులు జూపవాయిక ♦ పన్నగాచలనాయకా 74

మ॥ ఎట్టిదో హరి నీమనంబిటు ♦ లెంతవేడినగాని యే
మట్టుకున్ బెనుపట్టుగా నను ♦ మాత్రమైన గనుంగ దీ
పట్టునే విడనాడకుండిన ♦ పాడిగాదిక నన్ను చే
పట్టుకొమ్ము శుభప్రదాయక ♦ పన్నగాచలనాయకా 75

మ॥ ఎక్కువైన విభుండవై ధర ♦ నెల్లభక్తజనాళి నీ
వక్కజంబుగ నెల్లకాలము ♦ నాపదల్ విదళించి బల్
చక్కగా దయమీఱ నేలెదు ♦ స్వామిరిన్ విడనాడినే
బక్కవేల్పుల గొల్తునాయిక ♦ పన్నగాచలనాయకా 76

మ॥ ఇంతగా నిను వేడినందుక ♦ దేల నీదయ రాదు ర
వ్వంతయైనను నాపయిన్ మధు ♦ వైరి నాహృదయంబులో
చింతజేయుదు శ్రీహరీ దయ ♦ చేయరా తడవేలరా
పంతగించిన నోర్తునాయిక ♦ పన్నగాచలనాయకా 77

మ॥ నిన్ను సన్నుతిజేయువారల ♦ నేరముల్ క్షమియించవా
పన్నరక్షణ నాదుదీనత ♦ బాపవా కరుణించవా
యెన్నరుంగక జేసినన్ నెప ♦ మెన్నకన్ నను బ్రోవరా
పన్నగా వినుతింతు బాయక ♦ పన్నగాచలనాయకా॥ 78

మ॥ నేరమేమి యొనర్చినాడను ♦ నీరజోదర నీపదాం
భోరుహంబులు బట్టినాడను ♦ బ్రోవకన్ విడనాడెదో
శౌరి మన్మనసాబ్జమందని ♦ శంబుస్థాపన జేతు నా
భారమంతయు నీదిరాయిక ♦ పన్నగాచలనాయకా॥ 79

మ॥ మేదినీదయ జూపరా చల ♦ మేలరా కరుణించు నీ
పాదముల్ నెఱనమ్మితిన్ పొర ♦ పాటు సేయగబోకురా
సాదరంబుగ నమ్ము నేలెడు ♦ స్వామివీవని నామదిన్
పాదుగా దలకొందు బ్రోయక ♦ పన్నగాచలనాయకా॥ 80

మ॥ పన్నగాధిప శాయినీపద ♦ పద్మముల్ మదిలోపలన్
సన్నుతింతురు నీ విదిక్కని ♦ సర్వకాలము ధీయుతుల్
వన్నెకెక్కిన దండి భూపతి ♦ వంచు నిన్ను భజింతు నా
పన్నులన్ దయ బ్రోవుమీ యిక ♦ పన్నగాచలనాయకా॥ 81

మ॥ నిన్ను గాక మరెవ్వరిన్ కరు ♦ ణించి బ్రోవుమటంచు నే
నెన్నడైనను గాని వారల ♦ నెంచి స్తోత్రముజేయ నా
పన్నరక్షక నీట ముంచిన ♦ పాల ముంచిన నీవె సం
పన్నమూర్తి సుభప్రదాయక ♦ పన్నగాచలనాయకా॥ 82

మ॥ సారసోదర నీస్వరూపము ♦ సన్నుతించినవారి దు
ర్వార ఘోర భవవ్రజంబు ని ♦ వారణంబగునంత చి
త్స్వాచితంబగు మోక్షసౌఖ్యము ♦ పొందుచుందురు శాశ్వతా
పాగ నిర్మల భద్రదాయక ♦ పన్నగాచలనాయకా। 83

మ॥ ఆదిమూలవిరాట్టువై యఖి ♦ లాండకోటి యజాండముల్
పాదుగా సృజియించి నాడవు ♦ భారమేమియు లేక నే
వేదవేద్యసమస్తకారణ ♦ వేంకటేశ్వరకీర్తి సం
పాదిశాశ్వత భద్రదాయక ♦ పన్నగాచలనాయకా। 84

మ॥ ఒక్కరీతిని సంచరించక ♦ నుత్తమోత్తమనీవు పెక్
దిక్కుదిక్కుల బిక్కటిల్లుచు ♦ దీప్తిచేత వెలుంగు ని
న్నెక్కడంచు భజంతు నీకిక ♦ లెట్టివోగనజాల పెం
పక్కజంబుగ గొల్తు బాయక ♦ పన్నగాచలనాయకా॥ 85

మ॥ ఏలరాతడవేల రాచల ♦ మేలరాయిక నాయెడన్
ఫాలలోచనవంద్య నీపద ♦ పంకజంబులునమ్మి నీ
మ్రోలనిల్చియుజస్రమున్ మరి ♦ మ్రొక్కిసన్నుతిజేతు దూ
పాలిదేవ సుభద్రిదాయక ♦ పన్నగాచలనాయకా॥ 86

మ॥ ఇమ్ముగాభవదీయభక్తికి ♦ నేదియున్ సరిగాదురా
తమ్మికంటి మహాప్రభోదయ ♦ దాచకన్నను బ్రోవరా
నమ్మివేడిన వారలన్ విడ ♦ నాడుటేలొకో నీదురూ
పమ్మునాకును జూపరాయిక ♦ పన్నగాచలనాయకా॥ 87

మ॥ ఏకమై పరిపూర్ణమై సక ♦ లేంద్రియ ప్రకరాంత మ
స్తోకమై నిరవద్యమై కడు ♦ సూక్ష్మమై మొదలేక ని
ర్వ్యాకులంబకలంకమై యుప ♦ వర్గమైన పరాత్మరూ
పాకరంబగు భద్రదాయక ♦ పన్నగాచలనాయకా 88

మ॥ రెండురేకుల తమ్మిపైపది ♦ రెండురేకులు జేర్చి యా
రెండు ద్రోసియు రెండుబాసియు ♦ రెండుడాసియు రెంటిపై
రెండునొక్కటిజేసి వేరొక ♦ రెండు నొండునులేక నే
పండియుండిన భావమీవెక ♦ పన్నగాచలనాయకా 89

మ॥ మూటిమించియు మూటిగాంచియు ♦ మూటిచోటు [వరించి యా
మూటిసిన్ పదమూటిగెల్చియు ♦ మూటిపై గమకించి ము
మ్మూటికవ్వల సూటిదప్పక ♦ మ్రోయుచుండెడి నాదమే
బాటగా గనుగొందు పాయక ♦ పన్నగాచలనాయకా 90

మ॥ నాలుగింటిని జేర్చియున్ మఱి ♦ నాలుగింటినిగూర్చియున్
నాలుగింటి నతిక్రమించియు ♦ నాలుగింటి వహించియున్
యాలవాలంబేమి లేకయె ♦ నంతటన్ విలసిల్లు భూ
పాలసిన్ గొని యాను దేశిక ♦ పన్నగాచలనాయకా 91

మ॥ పంచభూతములన్ జయించియు ♦ పంచభూతగుణాంతమై
పంచశక్తి విలక్షణంబయి ♦ పంచకోశాతీతమై
పంచముద్రల కందరాక న ♦ పారమై విలసిల్లి ప్రా
పంచమెల్లను మించితీవెక ♦ పన్నగాచలనాయకా 92

మ॥ ఆరిటిన్ వధియించియున్ పది ♦ యూరిటిన్ బరిమార్చియున్
యారుజేర్చియు నారుగూర్చియు ♦ నారిటిన్ బోకార్చియున్
యారుపువ్వులమీదుగా పది ♦ యూరుకాంతుల పూర్ణమిం
పార రంజిలు దీవె బాయక ♦ పన్నగాచల నాయకా॥ 93

మ॥ ఏడుకోట్లపదార్థమున్ గొని ♦ యేమికష్టము లేకనే
యేడువార్ధుల దాటనీదియు ♦ నేడుకొండల వాడ యీ
రేడులోకము లెల్లనేలెడు ♦ రేడనిన్ మది గొల్తుగా
పాడవేమము భద్రదాయక ♦ పన్నగాచల నాయకా॥ 94

మ॥ ఎన్నశక్యము గాక నిత్యము ♦ నేకమయ్యును నంతమై
యున్నిలోకము లందు నిండి స్వ ♦ యం ప్రకాశవిశేషమై
మిన్నుమన్నునుగాక వెల్గున ♦ మేయదేశికరాయ యా
పన్నులను రక్షించుచుం బాయక ♦ పన్నగాచల నాయకా॥95

మ॥ చారునీల పయోధరంబుల ♦ సౌరుగేరు శరీరముం
మారకోటి వికాసమౌ సుకు ♦ మారముం దయపనూనశృం
గార మోహనరూపముం గల ♦ కైటభాసురశిక్షయిం
పారగా గనుపించవేయిక ♦ పన్నగాచల నాయకా॥ 96

మ॥ ఘోరకిల్బిష దూరసద్గుణ ♦ కోవిదాళి హృదబ్జ సం
చార జన్మవితండవారణ ♦ సర్వలోకశరణ్య వి
స్తార భారనివారణాఖిల ♦ తత్వరూపరమేశ యిం
పార బ్రోవగదయ్య నన్నిక ♦ పన్నగాచల నాయకా॥ 97

మ॥ దాసదోష నివారణాసుర ♦ దర్పశిక్షణ శౌరి ని
ర్వ్యాసవాఖిల దీనరక్షణ ♦ భాసమానవిలాస వి
ద్యాసమేత సుధీమణీవర ♦ ధర్మమార్గ విహారణా
భ్యాసవశ్యకి రాతశోషక ♦ పన్నగాచల నాయకా॥ 98

మ॥ మత్తకోకిల వృత్తముల్ సుమ ♦ మాలగా జతగూర్చితిం
చిత్తగింపుము వేంకటేశ్వర ♦ శ్రీకరంబుగ సత్కృతిం
యుత్తరిం సకలార్థసౌఖ్యకము ♦ లీయవే పరమేశ్వరా
పత్తమోర్క సుభద్రదాయక ♦ పన్నగాచల నాయకా॥ 99

మ॥ శ్రీవ్రలారికులాబ్ధి చంద్రుడ • శేషయార్యవరేణ్య నే
వాపరుండ బుధాళి సంగమ • వాంఛనీయుడ సత్యభా
మాపురిన్ నివసించు వాడన • మస్కృతుల్గొను వీరుడా
స్రావుమీరగ జేసెవారక • పన్నగాచల నాయకా ॥ 100

శ్రీ పీర్దౌశికేంద్రులవారిచే రచియింపబడిన

గ్రంథములు.

---

1. పరమానంద సుధాలహరి రు. 0—8—0.
2. పన్నగాచలనాయక శతకము 0—4—0.

ఈ గ్రంథములు వలయువారు:-

పులహారి పీరోజబాబు,

సత్తెనపల్లి.

(గుంటూరు జిల్లా)

అని వ్రాయవలయును.

రజిత ప్రెస్, తెనాలి.

13661